# పేదింటి వివాహానికి ఆత్మీయ సాయం



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

దూదేకుల నూర్ భాషా సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా జేఏసీ, రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో ఖమ్మం కాలవోడ్డులో నిరుపేద దూదేకుల నూర్ భాషా కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు లేని అమ్మాయికి వివాహం చేస్తున్న సందర్భంగా ఖమ్మం జిల్లా, మరియు రాష్ట్ర దూదేకుల నూర్ భాషా సంక్షేమ సంఘం తరపున షేక్  ఉమియాకి స్టీల్ వంట సామాను కిట్టు మొత్తము బహుమతిగా ఇవ్వడం జరిగింది. దూదేకుల నూర్ భాషా సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా జేఏసీ అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ దూదేకుల నూరు బాషా సంక్షేమ సంఘం జేఏసీ తరపున  తల్లిదండ్రులు లేనీ నిరుపేద కుటుంబాలకు అనేక సంవత్సరాలుగా సంఘం తరపున వారి వివాహాలకు స్టీల్ సామాను వంట సామాను కిట్టు మొత్తం కూడా అందించడం జరుగు తుంది. దానిలో భాగంగానే ఈరోజు ఖమ్మం కాలువ ఒడ్డు ప్రాంతానికి చెందినటువంటి కుటుంబానికి స్టీలు వంట సామాను మొత్తం ఉచితంగా అందించడం భవిష్యత్తులో కూడా ఇంకా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి మన దూదేకుల నూర్ భాషా సంక్షేమ సంఘం తరపున కొంతమంది రాష్ట్ర జిల్లా నాయకులు వారి సహాయ సహకారాలతోటి ఈ బహుమతిని అందిం చడం జరిగింది. ఈ కార్య క్రమంలో హాజరైన వారు దూదేకుల నూర్ భాషా సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర జేఏసీ నాయకులు షేక్ సిద్ద సాహెబ్, తెలంగాణ దూదేకుల నూర్భాషా సంక్షేమ సంఘం రాష్ట్ర జేఏసీ యూత్ ప్రెసి డెంట్ షేక్ హిమామ్, దూదేకుల నూర్ భాషా సంక్షే మ సంఘం రాష్ట్ర జేఏసీ మహిళా అధ్యక్షురాలు షేక్ ఖాజాబీ, ఖమ్మం జిల్లా దూదేకుల నూర్ భాషా జేఏసీ అధ్యక్షులు షేక్ లాల్ సాహెబ్ (రైల్వే లాల్) , ఖమ్మం జిల్లా దూదేకుల నూరు భాష జేఏసీ నాయకు లు షేక్ సైదులు (కాలువ ఒడ్డు) దూదేకుల నూర్ భాషా సంక్షేమ సంఘం ఖమ్మం నగర జేఏసీ అధ్యక్షులు షేక్ రసూల్ , షేక్ అల్లావుద్దీన్ పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలి

**కారేపల్లి, కెరటం న్యూస్**

కారేపల్లి గ్రామపంచాయతీ లోని అంబేద్కర్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ నగర్ కాలనీలో తేలికపాటి వర్షం పడినా రహదారులు బురదమయం అవుతున్నాయని దీనికి కారణం డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడమేనని ఇండ్లలో వాడుకుంటున్న మురుగునీరు వెళ్లే దారి లేక చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు మురుగునీరు కలిసి ఇండ్ల బయటికి వచ్చి బురద మయంగా మారుతున్నాయని ఈ సమస్యను



## తెలంగాణ భవన్‌లో
# ఐలమ్మకు నివాళులు



**హైదరాబాద్, కెరటం న్యూస్**

హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల(చాకలి) ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు సూదన్ పాల్గొని, ఐలమ్మ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు, బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, ఖమ్మం మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, భద్రాచలం నాయకులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్ మరియు నాయకులు బండారువీరబాబుతోపాటు పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.



# శ్రమ దోపిడీని అరికట్టాలి



**కారేపల్లి, కెరటం న్యూస్**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి అడుగులోనూ ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రాణాలను కాపాడే పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్నవారు మన ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు. వైద్యం అందించడమే తమ ప్రథమ కర్తవ్యంగా భావించే వీరిని, నేడు ప్రభుత్వాలు మోస్తున్న అనవసరమైన డేటా ఎంట్రీల భారం తీవ్రంగా కుంగదీస్తోంది.

**వృత్తి ధర్మానికి అడ్డుకట్ట:**

రోగులకు సేవలందించాల్సిన చేతులతో యాప్‌లు తిప్పుతూ, సర్వేలంటూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. వైద్యం పక్కన పెట్టి, కేవలం డేటా ఎంట్రీ మోయాల్సి రావడం వారి వృత్తిని అవమానించడమే అవుతుంది.

**ప్రజల్లో అభద్రతాభావం -- సిబ్బందికి ఆవేదన:**

కుష్టు సర్వే వంటి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరి ఓటీపీ (ఫ్రూ) అడగాలని ప్రభుత్వం పెట్టిన నిబంధన క్షేత్రస్థాయిలో పెను ముప్పుగా మారింది. సైబర్ మోసాలు పెరిగిన ఈ రోజుల్లో, ఓటీపీల కోసం వస్తున్న ఏఎన్ఎంలను చూసి గ్రామస్తులు భయంతో తలుపులు వేసుకునే దుస్థితి ఏర్పడింది. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన వైద్య సిబ్బందిపైనే అనుమానాలు పడేలా చేయడం అత్యంత బాధాకరం.

**గౌరవాన్ని కాపాడాలి:**

సమాజంలో అంకితభావానికి ప్రతీకగా నిలిచే ఈ మహిళా ఆరోగ్య సిబ్బందికి తగిన గౌరవం దక్కాలి. వారిని కేవలం క్లర్కులుగా, డేటా ఆపరేటర్లుగా చూడటం మాని, వారి అసలైన వైద్య సేవలకే పరిమితం చేయాలి.

**మా బలమైన డిమాండ్:**

వైద్య సిబ్బంది ఆత్మగౌరవాన్ని మంటగలుపుతున్న ఈ ఓటీపీ సర్వే విధానాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలి. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలపై బలవంతపు డేటా ఎంట్రీల భారాన్ని తొలగించి, వారు ఎలాంటి భయాలు లేకుండా ప్రశాంతంగా తమ ప్రాథమిక వైద్య సేవలను అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాము.